

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

# వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

బుధవారం | 29 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 7


## ప్రజలు అపోహలకు లోను కాకుండా, సాధారణ అవసరాలకు మాత్రమే పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయాలి

- అధికారులు క్షేత్ర స్థాయి పర్యవేక్షణ చేయాలి
- పెట్రోల్ బంక్ లలో నిల్వలను పరిశీలించి నివేదికలను అందించండి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి) :** ప్రజలు అపోహలకు లోను కాకుండా, సాధారణ అవసరాలకు మాత్రమే పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయాలని, అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో తనిఖీ లు నిర్వహించి నివేదికలు సమర్పించాలని

మిగతా 2 లో...



# తాగునీటి సరఫరా మెరుగ్గా ఉండాలి..

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి..
- ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి..

## రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, (ప్రజాజ్యోతి)** ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరైన అవగాహన కల్పించాలని, కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కేంద్రాన్ని వ్యవసాయ, రెవెన్యూ, పంచాయతీరాజ్

మిగతా 2 లో...

## దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ సత్య శారద




**వర్దన్నపేట, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యార్థులు, యువత,ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఏర్పాటు చేసిన అవగాహన సభలో విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద పాల్గొని మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు అని, వారికి మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండేలా అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం కూడా నష్టపోతాయని అన్నారు యువతను సరైన దారిలో నడిపించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. పాఠశాలలు, కళాశాలల స్థాయిలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా డ్రగ్స్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి ప్రవర్తనలో మార్పులను గమనించి సరైన మార్గదర్శనం చేయాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ప్రమాణం చేయించడంతో పాటు, నో డ్రగ్స్ సందేశంతో

మిగతా 2 లో...

## నెహ్రూ పార్కుకు పూర్వ వైభవం తీసుకురావాలి



**నర్సంపేట ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** నర్సంపేట అంగడి సెంటర్ లో నెహ్రూ పార్క్ పట్టణ ప్రజలు నెహ్రూ పార్కు వద్దకు వచ్చి అందులో సిమెంట్ బెంచ్ లపై కూర్చొని ఆనాడు సేదతీరే వారు.నీటిని పంపింగ్ చేస్తుంటే ఆనందపడే వారు కానీ చాలా రోజుల నుండి సదరు నెహ్రూ పార్కును

మిగతా 2 లో...

## పరకాలలో హిందూ సమ్మేళనం...

- అలరించిన అశేష హిందూ బంధువులు
- ఆకట్టుకున్న చిన్నారుల సంప్రదాయ నృత్యాలు
- హాజరైన పరకాల ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, ఏప్రిల్ 28,(ప్రజాజ్యోతి )** పరకాల పట్టణ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమం హిందూ బంధువులతో అలరించింది.ముందుగా గోమాత పూజతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సద్గురువు మహాదేవ స్వామీజీ హాజరయ్యారు. వక్త లింగం సుధాకర్ రెడ్డి, నీలం నిర్మల పాల్గొని హిందూ ధర్మ ఔన్నత్యం, పరమత సహనం, సంస్కృతి పరిరక్షణ పై ప్రసంగించారు. ఇందులో భాగంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. హిందూ సమయం అనేది మన సనాతన ధర్మం యొక్క గొప్పతనాన్ని ఐక్యతను చాటి చెప్పే

మిగతా 2 లో...

## ప్రజలు అపోహాలకు లోను కాకుండా, సాధారణ అవసరాలకు మాత్రమే పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)
జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సూచించారు. జిల్లాలో ఉన్న పెట్రోల్, డీజిల్ నిల్వల అంశం మీద మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో మినీ కాన్ఫెరెన్స్ హాల్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్నీ బంకుల్లో తహసీల్దార్, సివిల్ సప్లై, పోలీస్, లీగల్ మెట్రాలాజి శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి ఉన్న నిల్వలని పరిశీలించాలన్నారు. పెట్రోల్, డీజిల్ ఉన్నప్పటికీ స్టాక్ లేదని బోర్డు పెట్టిన బంక్ యజమానుల మీద చర్యలు తీసుకోవాలన్నారు. పెట్రోల్ బంకుల్లో సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. ఎక్కడైనా పెట్రోల్, డీజిల్ కొరత ఉంటే 1800 425 00 333 టోల్ ఫ్రీ నెంబర్ కి, రాష్ట్ర విపత్తుల హెల్ప్ లైన్ 1077 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలు ముందస్తుగా క్యాన్ లలో ఎక్కువ మొత్తంలో పెట్రోల్, డీజిల్ ని తీసుకెళ్ళకుండా చూడాలన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ బెన్ షాలోం, జనగాం, స్టేషన్ ఘనపూర్ ఆర్డివో లు గోపిరామ్, వెంకన్న, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ,ఆరోగ్య, విద్య, వైద్య,సంక్షేమ శాఖల అధికారులు, పెట్రోల్ బంక్ డీలర్లు పాల్గొన్నారు

## నెహ్రూ పార్క్ కు పూర్వ వైభవం తీసుకురావాలి



(మొదటి పేజీ తరువాయి...)
అధికారులు కానీ పాలకవర్గము కానీ ఎవరు పట్టించుకోకపోవడం వలన నెహ్రూ పార్క్ లో మలమూత్రాలు చేయుచున్నారు. తాగి మద్యం సీసాలో వేయుచున్నారు. నెహ్రూ పార్క్ ను ఉద్వటం లేదు క్లీన్ చేయడం లేదు చెత్త,చెదారం తో పేరుకుపోయి అపరిశుభ్రంగా మారింది.అందులోనే సిమెంట్ బెంచీలు విరిగిపోయి ఉన్నవి పార్కులోని నీరు అపరిశుభ్రంగా మారాయి చుట్టూ ఉన్న చిరు వ్యాపారుల వలన రోడ్డు మీద ట్రాఫిక్ నిలిచిపోయి జనాలకు ఇబ్బందికరంగా ఉంది.ఇప్పటికైనా మున్సిపాలిటీ సిబ్బంది ఇక్కడ ఉన్న నెహ్రూ పార్కు కు పూర్వ వైభోగం తీసుకురావాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి



(మొదటి పేజీ తరువాయి...)
ర్యాలీ నిర్వహించారు. యువతకు మత్తు పదార్థాల ప్రమాదాలపై వివరణాత్మకంగా అవగాహన కల్పించబడింది. అలాగే పిల్లల భద్రత, రక్షణకు సంబంధించిన చట్టాలు, ప్రభుత్వ పథకాలపై అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డి. ఆర్. ఒ విజయలక్ష్మి ,డి. ఎం. హెచ్. ఓ సాంబాశివరావు, తహసీల్దార్ విజయ్ సాగర్, మున్సిపాలిటీ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, మున్సిపల్ కమీషనర్ ఇ. జోనా, ఎంపీడీఓ వెంకట రామణ యస్. ఐ రాజు విద్యాశాఖ అధికారులు, పోలీస్ శాఖ, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కలు, రిసోర్స్ పర్సన్ లు, ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.


# తాగునీటి సరఫరా మెరుగ్గా ఉండాలి..

(మొదటి పేజీ తరువాయి...)
అధికారులు పర్యవేక్షిస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించేలా చూడాలని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా మిషన్ భగీరథ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట బావులను అద్దెకు తీసుకొని నీటి సరఫరా చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, ఇసుక కొరత రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జూన్ 2 నాటికి అధిక సంఖ్యలో గృహ ప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలని, డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచాలని



పేర్కొన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మొక్కల నాటేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని, దీని ద్వారా లభించే లాభాలను వివరించాలని ఉద్యాన శాఖ అధికారులకు మంత్రి తెలిపారు.పెండింగ్ లో ఉన్న ఆర్ & బి, పంచాయతీ రాజ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరమైన చోట చెక్ డ్యామ్ లు, ఫీడర్ చానళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ.. ఎల్కతుర్తి మండలంలో 13 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు జరుగుతున్నాయని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తున్నామని తెలిపారు. ధాన్యం తరలింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సంతాజీ, ఆర్డీఓ రాథోడ్ రమేష్, జడ్పీ సీఈవో శేషాద్రి, డీఆర్ డీఓ మేన శ్రీను, డీపీఓ లక్ష్మీ రమాకాంత్, ఆర్ & బీ ఈఈ సురేష్ బాబు, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజీద్ అలీ, ఏడీఏ ఆదిరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# పరకాలలో హిందూ సమ్మేళనం...









(మొదటి పేజీ తరువాయి...)
గొప్ప వేదిక అని అన్నారు. ఈ కార్యక్రమానికి పరకాల పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో హిందూ బంధువులు భజనలు, నినాదాలతో తరలివచ్చారు. పట్టణ మహిళలు మంగళ హారతులతో భక్తులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో లింగం సుధాకర్, నిర్మల మన మత సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. మన కుటుంబ వ్యవస్థ పటిష్టపడితేనే దేశ పటిష్టత జరుగుతుందని తెలిపారు. పట్టణమంతా కాషాయ జెండాలు, జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగింది.భక్తి కోలాటలతో, నాటకాలు పాటలు, చిన్నారులతో సంప్రదాయ నృత్యాలు అక్కడికి విచ్చేసిన వారిని ఆకట్టుకున్నాయి. హిందూ ధర్మ సమ్మేళన కమిటీ అధ్యక్షులు కొలుగూరి రాజేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు డాక్టర్ నాగబండి విద్యాసాగర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా సకల సౌకర్యాలు కల్పించారు. ఎలాంటి అవంతరీయా సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అశేష జనాలతో కార్యక్రమం ప్రశాంతంగా విజయవంతం అయింది.

## లోటస్ హాస్పిటల్ పై పిసిపిఎన్ డిటి చట్టం కింద కేసు నమోదు

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి ):** జనగాం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, జిల్లా అప్రోప్రియేట్ అథారిటీ ఆధ్వర్యంలో లోటస్ హాస్పిటల్ పై పిసిపిఎన్ డిటి చట్టం కింద మంగళవారం కేసు నమోదు, సస్పెన్షన్ చేశారు. పిసిపిఎన్ డిటి చట్టం, 1994 ప్రకారం జిల్లాలోని లోటస్ హాస్పిటల్ చెందిన పిసిపిఎన్ డిటి నమోదు నెం. 28/ డిఈఎంఓ / డిఎంహెచ్ఓ /జనగామ /2023 ను, చట్టంలోని సెక్షన్ 20(2) ప్రకారం విచారణ పూర్తయ్యే వరకు తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేయడం జరిగింది. పిసిపిఎన్ డిటి ధృవపత్రంలోని చిరునామా, ఫామ్ – ఏ, పరికరాల ఇన్వాయిస్ లలో ఉన్న చిరునామాతో సరిపోలకపోవడం. ఇన్స్పెక్షన్ చెక్ లిస్ట్ లో తేదీ, సమయం నమోదు చేయకపోవడం. డిఎల్ఏఏ కమిటీ సమావేశపు నిమిషాలు అందుబాటులో లేకపోవడం. సవరించిన ధృవపత్రం జారీ సమయంలో బయో మెడికల్ వ్యర్థాల సేవా ధృవపత్రం గడువు ముగియడం వంటి కారణాలతో సస్పెన్షన్ చేశారు. గర్భపూర్వ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం పూర్తిగా నిషేధం. అల్ట్రాసౌండ్ పరికరాన్ని పిసిపిఎన్ డిటి సంబంధిత సేవలకు ఉపయోగించరాదు. సస్పెండ్ చేసిన ధృవపత్రాన్ని 3 రోజులలో అధికారులకు అప్పగించాలి. నిబంధనల ఉల్లంఘన జరిగితే పిసిపిఎన్ డిటి చట్టం సెక్షన్ 23 ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. జిల్లాలో పిసిపిఎన్ డిటి చట్టం కఠినంగా అమలవుతోందని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా లింగ నిర్ధారణ వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలను నిరోధించడంలో జిల్లా ప్రజలు సహకరించాలని కోరారు.

# హుస్నాబాద్‌లో బీజేపీ నియోజకవర్గ స్థాయి శిక్షణ శిబిరాలు ప్రారంభం






**ఎల్కతుర్తి ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)** హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కొత్తకొండ గ్రామంలో గల బి ఆర్ కె ఫంక్షన్ హాల్‌లో "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ – 2026" పేరిట రెండు రోజుల శిక్షణ తరగతులు ఘనంగా ప్రారంభమయ్యాయి.

**తొలిరోజు విశేషాలు:**సిద్దిపేట బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ గారు ముఖ్య అతిథిగా హాజరై, పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వందేమాతరం గీతాలాపనతో, అధ్యక్షోపన్యాసంతో ఈ శిబిరాన్ని ప్రారంభించారు.

**ప్రధాన ప్రసంగం:** అంత్యోదయ ద్వారా సంతృప్తత – కేంద్ర ప్రభుత్వ పథకాలు అనే అంశంపై వక్తగా ప్రసంగించారు.

**కార్యకర్తలకు దిశానిర్దేశం:** ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో అందుతున్న ఫలాలను బూత్ స్థాయిలో ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**కార్యకర్తల విధివిధానాలపై చర్చ:**ఈ శిక్షణలో భాగంగా ఎల్కతుర్తి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సెషన్‌లో కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పాల్గొని, పార్టీ కార్యకర్తలు అనుసరించాల్సిన విధివిధానాలు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల గురించి లోతుగా వివరించారు.

**ముఖ్య అంశాలు:**రెండో రోజు ప్రణాళిక: ఇందులో రాష్ట్ర స్థాయి వక్తలు పాల్గొని వివిధ అంశాలపై ప్రసంగించారు పాల్గొన్న వారు: ముఖ్య అతిధులుగా రావు అమరేందర్ రెడ్డి. ముగా జయ శ్రీ గారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ నాయకులతో పాటు నియోజకవర్గంలోని మండలాల పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు రియు క్రియాశీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ముగింపు: మొదటి రోజు శిక్షణ తరగతులు జాతీయ గీతాలాపనతో ముగిశాయి.

# బిఆర్ఎస్ కు షాక్ 30 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక

- ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుఖీనే సంతాజీ



**ఎల్కతుర్తి ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుఖీనే సంతాజీ ఆధ్వర్యంలో చింతలపల్లి గ్రామానికి చెందిన సుమారు 30 బి ఆర్ ఎస్ కుటుంబాలు మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్తగా పార్టీలో చేరిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పేదల కోసం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు విద్య వైద్యం ఉపాధి రంగాల్లో చేపడుతున్న చర్యలు గ్రామీణ ప్రజలను ఆకర్షిస్తున్నాయని తెలిపారు. చింతలపల్లి గ్రామానికి చెందిన కొత్తగా చేరిన కుటుంబాలు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలబడుతున్న పార్టీ అని ప్రభుత్వ పథకాలు నేరుగా తమకు లబ్ధి చేకూర్చే విధంగా ఉన్నాయని తెలిపారు. గతంలో ఎదుర్కొన్న సమస్యలకు సరైన పరిష్కారం లభించలేదని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఆశాజనకంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామీణ స్థాయిలో ఈ తరహా చేరికలు కొనసాగుతుండడంతో ఎల్కతుర్తి మండలంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# పోలీస్ వ్యవస్థలో రాజకీయ జోక్యాన్ని అరికట్టాలి

- దళారి వ్యవస్థను నిర్మూలించాలి
- డిహెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్




**ఎల్కతుర్తి ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్ట పరిరక్షణ న్యాయం బాధ్యత వహించే ప్రధాన సంస్థ పోలీస్ శాఖ రాజ్యాంగం ప్రకారం ఈ వ్యవస్థ పూర్తిగా నిష్పక్షపాతంగా స్వతంత్రంగా పని చేయాలి, కానీ ప్రస్తుత పరిస్థితుల్లో పోలీస్ వ్యవస్థ రాజకీయ జోక్యం మరియు దళారీ వ్యవస్థల వల్ల తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో పోలీసు వ్యవస్థ పై రాజకీయ నాయకుల ప్రభావం పెరుగుతున్నది కేసులు నమోదు చేయడంలో ఆలస్యం చేయడం కొన్ని సార్లు ఫిర్యాదులను స్వీకరించకపోవడం అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం ప్రతిపక్షాలు లేదా సామాన్య ప్రజలపై అన్యాయ కేసులు నమోదు చేయడం వంటి ఘటనలు పెరుగుతున్నాయి. ఇది చట్టం ముందు సమానత్వం అనే రాజ్యాంగ సూత్రానికి విరుద్ధం ఇంకా ఒక కీలక సమస్యగా మారింది పోలీస్ స్టేషన్ల వద్ద దళారీ వ్యవస్థ బాధితులు తమ ఫిర్యాదులను నేరుగా నామోది చేయించుకోలేక మధ్యవర్తుల సహాయం తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ దళారీలు కేసులు ముందుకు తీసుకెళ్లడానికి డబ్బులు వసూలు చేయడం అధికారులతో అనాధికార సంబంధాలు పెట్టుకోవడం వంటి చర్యల ద్వారా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. దీనివల్ల పేదలు దళితులు బలహీన వర్గాలు అత్యంత నష్టపోతున్నారు. ఈ పరిస్థితులు కొనసాగితే ప్రజలు న్యాయవ్యవస్థపై విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉంది. ప్రజాస్వామ్య వ్యవస్థ బలహీనపడే ప్రమాదం ఉంది పోలీస్ వ్యవస్థపై రాజకీయ జోక్యాన్ని చట్టపరంగా నియంత్రించాలి. పోలీస్ అధికారులకు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే హక్కులు కల్పించాలి. ప్రతి ఫిర్యాదును తప్పనిసరిగా ఎఫ్ఐఆర్ గా నమోదు చేసే విధానాన్ని కఠినంగా అమలు చేయాలి. పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థలను బలోపేతం చేయాలి. దళారీ వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేయాలి. అవినీతి పోలీస్ సిబ్బంది మధ్యవర్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి..? పేదలు దళితులు బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉండాలి. పోలీస్ వ్యవస్థలో పారదర్శకత కోసం ప్రజా ఫిర్యాదు వ్యవస్థను బలోపేతం చేయాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి పోలీసు వ్యవస్థలో పారదర్శకత బాధ్యతను పెంచే సమగ్రహ సంస్కరణలు చేపట్టాలి. పోలీస్ శాఖను రాజకీయ ప్రభావం నుంచి పూర్తిగా విముక్తి చేయాలి. ప్రజలకు న్యాయం అందేలా నిష్పక్షపాత వ్యవస్థను ఏర్పాటు చేయాలి అని అన్నారు. లేనిపక్షంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పై ప్రజల విశ్వాసం పూర్తిగా దెబ్బతింటుంది ఈ పరిస్థితుల్లో ప్రజా ఉద్యమాలు తీవ్రతరం కావడం అనివార్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శనిగరం రాజ్ కుమార్, డిహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శి నిమ్మల మనోహర్, బి కే యం యు జిల్లా కార్యదర్శి కర్రే లక్ష్మణ్, నాయకులు చంద్రమౌళి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ గొడుగుల పంపిణీ





**ములుగు ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి ):**ములుగు జిల్లా కేంద్రంలో ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు లయన్స్ పెద్ద గొడుగుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ములుగు లయన్స్ క్లబ్ లో నూతనంగా చేరిన యెలగందుల మోహన్, వలస మధు,దొంతిరెడ్డి సురేందర్ రెడ్డి చేతుల మీదుగా చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేయడం జరిగినదని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ఈ ఎండా కాలంలో చిరు వ్యాపారులు ఎండ వేడికి తట్టుకోలేక అవస్థలు పడుతున్నారని, వారికి కొంత ఉపశమనం కోసం ఈ గొడుగులు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా గొడుగులు తీసుకున్న చిరు వ్యాపారులు మాట్లాడుతూ..మా బాధను అర్థం చేసుకొని గొడుగులు ఇచ్చి ఎండ నుండి ఉపశమనం కల్పించినందుకు ములుగు లయన్స్ క్లబ్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు సెక్రటరీ చుంచు రమేష్, ట్రెజరర్ ఆడేపు రాజు,కొండి సాంబశివ జెడ్ సి (ఎలెక్ట్ ), మేరుగు రమేష్ ఐపిపి,సాని కొమ్ము రవిందర్ రెడ్డి, పిఆర్సి,లయన్ సోమ నర్సయ్య,ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీతక్క ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి వేగం

- కాంగ్రెస్ నాయకుల పర్యవేక్షణ

**ఏటూరు నాగారం ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి** ములుగు జిల్లా గ్రామాల అభివృద్ధికి మంత్రి సీతక్క కృషి ప్రత్యేకంగా నిలుస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఆత్మ చైర్మన్ కర్ల అరుణ, ఆర్టీఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ది రాజబాబు తదితరులు కోయగూడా ఎల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పాప్కపురం గ్రామాన్ని సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల పనులను నాయకులు పర్యవేక్షించారు. సీఆర్ గ్రాంట్ కింద మంత్రి సీతక్క పాప్కపురం గ్రామానికి రూ.1 కోటి నిధులు మంజూరు చేయగా, పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. వర్షాకాలంలో గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా సీసీ రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థలు పూర్తి స్థాయిలో ఏర్పాటవుతున్నాయని, దీనిపై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.మంత్రి సీతక్క గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ములుగు జిల్లాలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిల నిర్మాణం చేపట్టి గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నారని అన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పాలనలో గ్రామాల అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. అప్పట్లో గ్రామాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, ఇప్పుడు మాత్రం సీతక్క నేతృత్వంలో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా మండల నాయకులు బంటు ఉదయ, మంజుల, సంపత్ పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ సంఘాల పేరుతో వసూళ్ళకు పాల్పడితే ఉపేక్షించేది లేదు



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):జర్నలిస్ట్ సంఘాల పేరుతో వసూళ్ళకు పాల్పడితే ఉపేక్షించేది లేదని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యుజె – ఐజేయు) ములుగు జిల్లా అధ్యక్షుడు ఎండిషఫీ అహ్మద్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు,జిల్లా అధ్యక్షుడు పిట్టల మధు సూదన్, టియుడబ్ల్యుజె –143 జిల్లా కన్వీనర్ దూడబోయిన రాకేష్ ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు.జర్నలిస్ట్ సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ట్రేడ్ యూనియన్స్,ప్రెస్ క్లబ్ లకు మాత్రమే చట్టబద్ధత ఉందని తెలిపారు.జాక్ ల పేరుతో జర్నలిస్టుల ఐక్యతను దెబ్బ తీసే ప్రయత్నం చేయవద్దని సూచించారు.ములుగు జిల్లాలో గుర్తింపు పొందిన యూనియన్లు వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం వేర్వేరు వేదికలపై తమ గళాన్ని వినిపిస్తున్నా ఒకే నినాదానికి కట్టుబడి ఉన్నాయని అన్నారు.కానీ, కొందరు అసంబద్ధమైన నిర్ణయాలు తీసుకుంటూ జర్నలిస్టుల మధ్య చీలికలు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. సమిష్టిగా ఉంటేనే బలమన్నారు. ఎలాంటి నిబద్ధత, గుర్తింపు లేని సంఘాల పేరుతో విడిపోయి సమాజంలో చులకన కావద్దని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ జేఏసీ పేరుతో జర్నలిస్టు సంఘాలు లేవని యూనియన్ల సహకారంతోటే సమస్యల పరిష్కారం జరుగుతాయని అన్నారు.యూనియన్లకు సంబంధం లేకుండా జేఏసీని ఏర్పాటు చేయడం హాస్యాస్పదమన్నారు. వ్యక్తి గత హోదాలు,పదవులకోసం జర్నలిస్టుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడం హేయ మైన చర్య అని అన్నారు.

## గన్నారం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

- యూరియా వాడకాన్ని తగ్గించాలి
- అవసరం మేరకే రసాయనాలు వాడాలి
- శాస్త్రవేత్త డాక్టర్ గోన్ల నాయక్



రాయపర్తి ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని గన్నారం గ్రామంలో మంగళవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాస్త్రవేత్త డాక్టర్ పి గోనుల నాయక్ పాల్గొని మాట్లాడుతూ మార్కెట్లో గిరాకీ ఉన్న విత్తనాలను వాడుకోవాలని అన్నారు. ఆర్ఎన్ఆర్ 15048, డబ్ల్యు జి ఎల్ 9 6 2, కే ఎన్ ఎం 1632, బి పి టి 5204,0 జేజిఎల్ 1798 రకాలను వాన కాలంలో వాడుకోవాలని సూచించారు. ఏ సాగునీటి ఆదా యూరియా వాడకం తగ్గింపు, రసానిక వాడకానీ తగ్గింపు చేసుకోవాలని అన్నారు.

## సాయిబాబా దేవాలయం 26వ వార్షికోత్సవం ఏర్పాట్లు పూర్తి



ఏటూరునాగారం, ఏప్రిల్ 28 ప్రజా జ్యోతిమండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి బాబా దేవాలయం 26వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని భక్తుల సహకారంతో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా బుధవారం ఉదయం నుంచి సాయి నాథునికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆనంద్ పాండే శర్మ, రాధాకృష్ణ శర్మ పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం, తీర్థప్రసాదం పంపిణీ చేయనున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు.ఈ వేడుకకు గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సాయినాథుని ఆశీస్సులు పొందాలని కోరారు. అలాగే అంజన్న మాలధారులు కూడా పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని నిర్వాహకులు ఆహ్వానించారు. అందరూ ఈ కార్యక్రమానికి ఆహ్వానితులేనని పేర్కొన్నారు.

# లింగ సమానత్వం,బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన అవసరం

- షీ టీం ములుగు పోలీస్
- షీ టీమ్స్ ఆధ్వర్యంలో మహిళలు,పిల్లల భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి): సమాజ అభివృద్ధికి లింగ సమానత్వం కీలకమైన అంశమని,లింగసమానత్వం,బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన అవసరమని ములుగు జిల్లా షీ టీమ్ ఇంచార్జి డిఎస్పీ కిషోర్ కుమార్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ పురస్కరించుకొని మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో మహిళలు,పిల్లల భద్రత,లింగ సమానత్వం, బాల్య వివాహాలనిర్మూలనపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమం ములుగు జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ములుగుజిల్లా షీ టీమ్ ఇంచార్జి డిఎస్పీ కిషోర్ కుమార్ ముఖ్య అతిథిగా కోల్గొని మాట్లాడారు.మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించడంతో పాటు,పిల్లల భద్రతకు సంబంధించి పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.పని ప్రదేశాల్లో గాని,బహిరంగ ప్రదేశాల్లో గాని,మహిళలు వేధింపులకు గురైతే వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 8712576528కు సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని, బాధితులు ఎలాంటి భయం లేకుండా ముందుకు రావాలని డిఎస్పీ కిషోర్ కుమార్ హామీ ఇచ్చారు. స్మార్ట్ ఫోన్ల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాల పట్ల మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆన్ లైన్ మోసాలకు గురైనప్పుడు సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.సమాజాభివృద్ధికి లింగ సమానత్వం కీలకమైన అంశమని పేర్కొన్నారు. మహిళలు,పురుషులు సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.బాలికలకు విద్య, ఆరోగ్యం,భద్రత కల్పించడం ద్వారా సమానత్వం సాధ్యమవు తుందని తెలిపారు.బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక సమస్య అని పేర్కొన్నారు.ఇవి ఆరోగ్య సమస్యలు,విద్యలో అంతరాయం,ఆర్థిక ఇబ్బందులకు దారి తీస్తాయని చెప్పారు. చట్టపరంగా బాల్య వివాహాలు నిషేధించబడినవని అన్నారు.18 ఏళ్ళ లోపు బాలికలు వివాహాలు జరగకుండా సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బాల్య వివాహాలపై సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు లేదా హెల్ప్ లైన్ నంబర్ 1098 కు సమాచారం అందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్, ఎస్సై మౌనిక,కానిస్టేబుల్ మొగిలి,మహిళా కానిస్టేబుల్స్ చైతన్య, నవ్య పాల్గొన్నారు.

## ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- రైతులకు మద్దతు ధర లక్ష్యం



ఏటూరునాగారం ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి మండలంలోని వివిధ గ్రామాలలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ బృందం. ఆత్మ చైర్‌పర్సన్ కర్ల అరుణ ప్రారంభించారు. రామన్నగూడెం–పాప్కాపూర్, రోహీర్, శివపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలను ప్రారంభిస్తూ రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఐకేపీ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల కష్టానికి తగిన మద్దతు ధర అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ గ్రామాన ఈ కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు.ధాన్యం విక్రయాల సమయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా జరగాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐకేపీ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల నాయకులు చిటమట రఘు, ఆర్టీపీ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, సర్పంచులు గద్దల నవీన్, దేవులపల్లి విజయ్ కుమార్, జబ్బ సరోజన, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ది రాజ్ కుమార్, మండల యూత్ అధ్యక్షులు గంట కృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షులు గ్రామ మహేష్, కొండగొర్ల శ్రీనివాస్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కట్కూరి రాధిక, వార్డు సభ్యులు దనసరి సుగుణ, పిఎసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి యాదవ్, సాయిని శ్రీనివాస్, దనసరి చందు, మల్యాల రామచందర్, మాజీ ఎంపీటీసీ కోడి వేణు గోపాల్, బంటు ఉదయ, ఎంపెల్లి రమ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు సాకారం

- లబ్ధిదారుల ఆనందం వెల్లివిరిసింది



ఏటూరునాగారం ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి ఏటూరు నాగారం మండలం రోహీర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గజ్జెల విజయ తిరుపతి తమ సొంత ఇంటి కల నెరవేరిందంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఇంటి నిర్మాణంలో భాగంగా స్లాబ్ వేస్తున్న సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆహ్వానించగా, వారు అక్కడికి చేరుకుని పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, తమలాంటి నిరుపేద కుటుంబాలకు సొంత ఇల్లు కట్టుకోవడం ఒక కలగా మాత్రమే ఉండేదని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన సహాయం వల్ల అది నిజమైందని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారం, మంత్రి సీతక్క కృషి వల్ల ఇందిరమ్మ ఇల్లు లబ్ధి పొందామని, ప్రస్తుతం ఇంటి నిర్మాణం చివరి దశకు చేరుకోవడం తమకు అపార సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు.మంత్రి సీతక్క గ్రామీణ పేదల గృహ అవసరాలను తీర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ఆమె సహకారంతో అనేక కుటుంబాలు సొంత ఇళ్లలో నివసించే అవకాశం పొందుతున్నాయని తెలిపారు. ఆమెకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని లబ్ధిదారులు భావోద్వేగంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, సర్పంచ్ దేవులపల్లి విజయ్ కుమార్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్ కుమార్, సోదారి హరీష్, గ్రామ కమిటీ అధ్యక్షులు కొండగొర్ల శ్రీనివాస్, సాయిని శ్రీనివాస్, పూతల ఉషారాణి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్స్ కరాటే ట్రైనింగ్ క్యాంప్ ప్రారంభం



ఏటూరునాగారం, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి ములుగు జిల్లా కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 2026 అడ్వాన్స్ కరాటే ట్రైనింగ్ క్యాంప్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి, మంత్రి సీతక్క తనయుడు కుంజా సూర్య హాజరై క్యాంప్ ను ప్రారంభించారు.ఏటూరునాగారం లోని టి టి డబ్ల్యు ఆర్ ఈ ఐ ఎస్. గర్ల్స్ జూనియర్ కళాశాలలో ఈ నెల 25 నుండి 28 వరకు నిర్వహిస్తున్న ఈ శిక్షణ శిబిరంలో యువ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. కరాటేలో నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి ఈ క్యాంప్ ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఇటీవల నిర్వహించిన సీఎం కప్ లో విజయం సాధించిన క్రీడాకారులను ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. వారి ప్రతిభను అభినందిస్తూ ముఖ్య అతిథి ప్రోత్సాహకరంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, క్రీడాకారులు, శిక్షకులు స్థానికులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి జన్మ నక్షత్రం ఉత్తరాషాడ పడిపూజ, పుష్పాభిషేక మహోత్సవం

- పడిపూజ దాత పుల్లూరు వేణు పూర్ణిమ
- ముఖ్యఅతిథి భూక్య రవికుమార్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్





**నర్సంపేట ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ ఆదేశాల మేరకు అయ్యప్ప స్వామి జన్మదినం ఉత్తరాషాడ నక్షత్రంలో జన్మించిన సందర్భంలో ప్రతి మాసం ఉత్తరాషాడ నక్షత్ర పడిపూజ,పుష్పాభిషేక మహోత్సవం ఏర్పాటు చేయడం జరిగింది.ఈపడిపూజ దాత పుల్లూరి వేణు పూర్ణిమ లు కుటుంబ సమేతంగా పాల్గొని ఎంతోవైభవంగా అష్టాభిషేకాలు, పూలాభిషేకాలు,పంబ ఆరట్టు కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు మాట్లాడుతూ పుల్లూరి వేణు పూర్ణిమ ల కూతురు వాసవి విద్యలో ఉన్నత స్థాయిలో అంచలంచలుగా ఎదుగుతూ కోయంబత్తూరు లో ఇంటర్నేషనల్ బిజినెస్ మిషనరీగా ఉద్యోగరీత్యా తొలిసారి వేతనం అయ్యప్ప స్వామి సేవకై ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ విశిష్టతలను తెలుసుకొని, తమ పెళ్ళి రోజు వేడుకలను అయ్యప్ప స్వామి దేవాలయంలో జరుపుకోవాలని దూర ప్రాంతంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పనిచేస్తున్న భూక్య రవికుమార్ దంపతులు ఈ పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ఎంతో పరవశించి ఆనందాన్ని వెల్లుబుచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ హిందువుగా పుట్టడం నా అదృష్టం అని అయ్యప్ప స్వామి యొక్క హరిహరాసనం అనే పాట మా కుటుంబాన్ని ఎంతో ఆకర్షించిందని ఆ పాట వినగానే మా పిల్లలు హాయిగా నిద్రపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు దేవిశ్ మిశ్రా బృందం అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహంతో పదినెట్టాంబడి అలంకరించిన గురుస్వాములు తో పూజలో అభిషేకాలు చేయగా స్వామివారికి ధూప దీప నైవేద్యం ఏర్పాటు చేశారు. భజన మండలి గానాలతో భక్తి గీత పరవశంలో ఆరగించగా భక్తులకు మహా అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరిగింది.నెక్కొండ మండలం చంద్రుగొండ నివాసితులు భూక్య రవికుమార్ అరుణ దంతాలపల్లి పోలీసు ఎస్సైగా విధులు నిర్వహిస్తు వివాహ దినోత్సవ సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయం దర్శించి అభిషేకంలో పాల్గొనగా ఆలయ కమిటీ శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు సైప సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి,కోశాధికారి దొడ్డ రవీందర్,పడిపూజ దాతలు పుల్లూరు వేణు పూర్ణిమ, వాసవి, హర్షిని,పునీత్ లక్ష్మీనారాయణ, ధనలక్ష్మి, ప్రవీణ్ కుమార్,రజిత శౌర్య సాయి, విజయ్ బండారుపల్లి చెంచారావు,శ్రీరాం ఈశ్వరయ్య, కిరణ్, ఇరుకుల్లా వీరలింగం,దొడ్డ వేణు,మల్యాల రాజు,ఆకుల ప్రభాకర్ మిడిదొడ్డి బాబురావు, గందె సంజీవరావు, రమేష్, బా దం విజయ్,అనిల్, భరత్, దేశి రాము, సర్వేశామ్ భజన గాన బృందం, సురేష్, యాకయ్య, రంగనాథ్ శ్రీనివాసచా రి, ఆంజనేయస్వామి స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి అనుచరుడి మాజీ జడ్పిటిసి మేడిశెట్టి రాములు కాంగ్రెస్ లో చేరిక



**పర్వతగిరి, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి )**వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో ఆయనకు పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మేడిశెట్టి రాములు మాట్లాడుతూ హరిజన, గిరిజన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తనను ఆకర్షించాయని తెలిపారు. అలాగే వర్ధన్నపేటలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కూడా తన నిర్ణయానికి కారణమయ్యాయని చెప్పారు. సమాజంలోని నిమ్న వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ వేదికగా పనిచేయాలనే సంకల్పంతో పార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు. ఎన్నో సంవత్సరాలుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అనుచరుడిగా, ఆయన అడుగుజాడల్లో నడిచినా తగిన గుర్తింపు, ప్రోత్సాహం లభించలేదని రాములు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, చీటుకూరి అశోక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌కు భారీ షాక్...** బీఆర్ఎస్ పార్టీకి పర్వతగిరి మండలంలో గట్టి దెబ్బ తగిలినట్లైంది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అనుచరుడిని ఎలాంటి ముందస్తు హెచ్చరిక లేకుండానే పార్టీ నుంచి సస్పెండ్ చేసిన ఘటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ పట్ల ఎన్నో ఏళ్లుగా నిబద్ధతతో పనిచేసిన నాయకుడిని ఒక్కసారిగా మందలింపు లేకుండా సస్పెండ్ చేయడం పట్ల స్థానిక కార్యకర్తల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. పార్టీ కోసం కష్టపడ్డ వారిని గుర్తించకుండా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామంతో ఇప్పటికే పార్టీని వీడిన నేతల సరసన మరికొందరు వెళ్లే అవకాశాలపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కీలక అనుచరుల పట్ల వ్యవహరిస్తున్న తీరు మారకపోతే భవిష్యత్తులో మరిన్ని షాక్‌లు తప్పవని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రతి ఒక్కరు స్వీయ నమోదు చేయించుకోవాలి





**వర్ధన్నపేట,ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి :**భారత ప్రభుత్వం చేపట్టిన జనగణన లో భాగంగా స్వీయ నమోదు(సెల్ఫ్ ఏనురోల్మెంట్ ) ఆన్లైన్ నమోదు కార్యక్రమమును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడీ రాజ్ రెడ్డి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,లు సంయుక్తంగా పిలుపునిచ్చారు వర్ధన్నపేట ఏ.ఎస్.ఓ అరెల్లి రాజు సమక్షంలో జనగణన–2027 లో భాగంగా "స్వీయ నమోదు (సెల్ఫ్ ఏనురోల్మెంట్ ) చేయడం జరుగుతుంది.ఈ నెల ఏప్రిల్ 26 వ తేదీ నుండి నుంచి మే 10 వ తేదీ వరకూ ప్రత్యేకంగా రూపొందించిన వెబ్ పోర్టల్ ద్వారా ప్రతి కుటుంబం తమ గృహ, కుటుంబ వివరాలను స్వయంగా ఆన్ లైన్లో నమోదు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించడం జరిగింది.స్వీయ నమోదు ద్వారా కుటుంబాల వాస్తవ పరిస్థితులు, సభ్యుల వివరాలు,గృహ సమాచారం ప్రభుత్వానికి సమగ్రంగా అందుబాటులోకి వస్తాయని భవిష్యత్తు సంక్షేమ పథకాలు అమలులో ఇది ఎంతో ఉప యోగకరంగా ఉంటుంది. కావున ప్రజలంతా స్వీయ నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# దౌలత్ నగర్ లో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**పర్వతగిరి, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి )**పర్వతగిరి మండల పరిధిలోని దౌలత్ నగర్ గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, ఐకేపీ సంఘం నేతృత్వంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ఐలపాక స్వరూప ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారుల ఉచ్చులో పడకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని సూచించారు.సన్నధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు బోనస్ కూడా అందిస్తున్న ప్రభుత్వం దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేందర్, ఐనవోలు ధర్మకర్త బందెల వెంకన్న, ఏపీఎం రాజీరు, నాయకులు దొనికి కొమురయ్య, ఆడెపు కుమారస్వామి, శ్రీశైలం బర్ల స్వామి, వార్డు సభ్యులు, మహిళా సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం తైబజార్ వాయిదా.. నేడు వేలం

**పర్వతగిరి, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)** మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామ పంచాయతీ పరిధిలో 2026–27 సంవత్సరానికి నిర్వహించిన తైబజార్ రెండో విడత వేలం పాటకు ఎవరూ ముందుకు రాకపోవడంతో వాయిదా పడింది. ఈ వేలాన్ని 29 ఏప్రిల్ బుధవారం ఉదయం 10:30 గంటలకు మళ్లీ నిర్వహించనున్నారు.పాల్గొనదలచిన వారు ఉదయం 10 గంటలలోపు రూ.2 లక్షల డిపాజిట్‌తో పాటు ఇంటి పన్ను రసీదు, నో డ్యూ సర్టిఫికెట్ సమర్పించాలని సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ తెలిపారు.



# కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో క్లోరిన్ లీకేజీపై మాక్ డ్రిల్

- కార్యక్రమాన్ని పర్యవేక్షించిన సిఈ శ్రీ ప్రకాష్







**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 28** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో చెల్పూర్‌లోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగడ శ్రీ ప్రకాష్ హన్మకొండ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎం. వెంకన్న ఆధ్వర్యంలో క్లోరిన్ లీకేజీపై మాక్ డ్రిల్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్లోరిన్ లీక్ జరిగిన సందర్భంలో తీసుకోవలసిన జాగ్రత్తలను సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు కార్మికులు.

## మాదకద్రవ్యాల పై విద్యార్థులకు ఎస్సై అవగాహన

- అశోక్ నగర్ సైనిక్ స్కూల్ లో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**ఖానాపురం /ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి)** ఖానాపురం మండలం అశోక్ నగర్ సైనిక్ స్కూల్లో ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై రామ్మోహన్ ఆధ్వర్యంలో బాలల భద్రత& మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థులు బాల్య దశ నుంచే ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకోవాలన్నారు. క్షణిక ఆనందం కోసం గంజాయి లాంటి మాదకద్రవ్యాల అలవాటు వల్ల సామాజికంగా, ఆరోగ్య, ఆర్థిక నష్టాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనునిత్యం వ్యాయామం చేస్తూ శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు.జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, వాటిని సాకారం చేసుకునే దిశగా కృషి చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.

## ఉప సర్పంచ్ ల నూతన మండల కమిటీ ఎన్నిక

- గ్రామాల అభివృద్ధిలో చురుగ్గా పాల్గొనాలి
- రాష్ట్ర ఉపాధ్యక్షులు బోట్ల కార్తీక్



**వెంకటాపురం ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):** గ్రామాల అభివృద్ధిలో ఉప సర్పంచ్ లు చురుగ్గా పాల్గొనాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల కార్తీక్ అన్నారు.మంగళవారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె షరీఫోద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఉప సర్పంచ్ లు సమస్యలపై ఐకమత్యంతో కలిసిమెలిసి ముందుకు వెళ్లాలని సూచించారు.అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉప సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులుగా గుండెల ప్రశాంత్ యాదవ్,గౌరవ ఉపాధ్యక్షులుగా కొప్పుల వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శిగా కొర్సం మురళి,ఉపాధ్యక్షులుగా పూణెం రాజేశ్వరి,కోశాధికారిగా రేగ లలిత లు నియామకం అయ్యారు.ఈ కార్యక్రమంలో మండలంలోని 14 గ్రామ పంచాయతీల ఉపసర్పంచ్ లు పాల్గొన్నారు.

## "మంత్రి సీతక్క నమ్మకం నిలబెట్టుకుంటాం

- ఉత్సవ కమిటీ సభ్యుల సంకల్పం"



**ఏటూరు నాగారం ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి** మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీని రెండోసారి ఏర్పాటు చేశారు. కమిటీపై నమ్మకం ఉంచి మరో సారి అవకాశం కల్పించినందుకు సభ్యులు మంత్రి సీతక్క కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకులు అశోక్ , మండల అధ్యక్షులు జయరామ్ రెడ్డి , నాయకులు సోమన్న కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కమిటీలో చైర్మన్‌గా యర్రం సురేష్ బాధ్యతలు స్వీకరించగా, సభ్యులుగా నాసిరెడ్డి నాగిరెడ్డి, మండవ రామకృష్ణ, దామెర సారయ్య, పల్నాటి సత్యం, వేమ రవి, చందర్లపాడు శ్రీనివాస్, పూజా నరేందర్, బోడ గురవయ్య, కాటబోయిన నరసింహారావు, బొడ్డు సుధాకర్, పాయం అనిత లను ఎంపిక చేశారు. మొత్తం 13 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ... తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని ఉత్సవాలను విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు.

# ములుగు మున్సిపల్ సమావేశంలో కీలక నిర్ణయాలు







**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు మున్సిపాలిటీ సాధారణ సమావేశం మంగళవారం మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వారు పారిశుద్ధ్య కార్మికుల జీతాలు,అభివృద్ధి అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు. పారిశుధ్య వాహనాల మరమ్మతులు,నీటి సరఫరా, చేతిపంపుల రిపేర్లు,వీధి దీపాల సమస్యలు వంటి వాటిపై చర్చించారు.టౌన్ ప్లానింగ్ లో రోడ్డు వెడల్పు సర్వే అంశాన్ని పరిశీలించారు.రెవెన్యూ విభాగంలో భవనాల కొలతలను సిజిజి పోర్టల్ లో అప్ డేట్ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

>>> మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక

ములుగు మున్సిపాలిటీలో కో–ఆప్షన్ సభ్యుల ఎన్నిక మంగళవారం ఏకగ్రీవంగా నిర్వహించారు.తెలంగాణ మున్సిపాలిటీస్ కో–ఆప్షన్ మెంబర్ రూల్స్–2020 ప్రకారం నలుగురు సభ్యులను ఎంపిక చేశారు. అందులో ఓడ సుజాత, కుక్కల నాగరాజును ప్రత్యేక కోటా కింద ఎంపిక చేశారు. సయ్యద్ ఆసియా,ఎండి. షర్ఫోద్దిన్ ను అల్పసంఖ్యాక వర్గం నుండి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా,కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపల్ కమిషనర్ రమేష్,కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

## జిపి ఉద్యోగుల గోవిందరావు పేట మండల అధ్యక్షుడిగా దుస్స సతీష్

- అధికారికంగా ప్రకటించిన సంఘం వ్యవస్థాపక కో ఆర్డినేటర్ నెమలి నర్సయ్య మాదిగ



**గోవిందరావుపేట ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా గోవిందరావు పేట మండల గ్రామ పంచాయతీ ఉద్యోగుల అధ్యక్షుడిగా దుస్సా సతీష్ ఎన్నికైనట్లు ఆ సంఘం వ్యవస్థాపక కో ఆర్డినేటర్ నెమలి నర్సయ్య మాదిగ అధికారికంగా ప్రకటించారు.ములుగు జిల్లా గోవిందరావుపేట మండలకేంద్రం లోని జిపి కమ్యూనిటీ హాల్ లో గోవింద రావుపేట మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో పని చేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లు (తాత్కాలిక దినసరి వేతనం, కన్సాలిడేటెడ్,డైలీ వేజ్ తదితర పేర్లతో విధులు నిర్వర్తిస్తున్న కారోబార్,పంపు మెకానిక్,పంపు ఆపరేటర్స్, ఎలక్ట్రిషన్,పారిశుద్ధ్య కార్మికులు,ట్రాక్టర్ డ్రైవర్లు, వాటర్ మెన్, అటెండర్లు, నైట్ వాచ్ మెన్లుగా పిలువ బడుచున్న)అన్ని తరగతుల ఉద్యోగులతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా గోవిందరావు పేట మండల కమిటీని ప్రజాస్వామ్య బద్ధంగా ఏకగ్రీవంగా సంఘం వ్యవస్థాపక కో ఆర్డినేటర్ నెమలి నర్సయ్య మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షుడిగా దుస్సా సతీష్(ఎలక్ట్రిషన్) అధికార ప్రతినిధిగా దరిపెల్లి మురళి (కారోబార్),ప్రధాన కార్యదర్శిగా గరిగె ఐలయ్య (వాటర్ మెన్),కోశాదికారిగా యాస సంజీవరెడ్డి (ఎలక్ట్రిషన్) సోషల్ మీడియా ఇంచార్జి సూరారం రాజు,మండల ఉపాధ్యక్షులుగా అబూబ్ ఖాన్ (కారోబార్) గొట్టిపర్తి సీతా రాములు(కారోబార్) సప్పిడి నర్సమ్మ (స్వీపర్),మండల కార్యదర్శులుగా పసులాది నగేశ (ట్రాక్టర్ డ్రైవర్),పుణెం సౌజన్య ఆదివాసీ(కారోబార్),పూనెం సమ్మయ్య (ట్రాక్టర్ డ్రైవర్), బానోత్ శేషుబాబు(ట్రాక్టర్ డ్రైవర్)సోషల్ మీడియా ఇంచార్జి సూరారం రాజు (పంప్ఆపరేటర్) లు ఎన్నికయ్యారు.సభ్యులుగా అజ్మీరా జుమ్మిలాల్ (కారో బార్), చీమల లక్ష్మినారాయణ(కారో బార్),లకావత్ శ్రీరామ్(ట్రాక్టర్ డ్రైవర్),గోంది రాజన్న ఆదివాసీ, పసుల రాజయ్య స్వీపర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా మహిళా కమిటీ మండల అధ్యక్షురాలుగా నవుదురి విజయలక్ష్మి,మహిళా అధికార ప్రతినిధిగా అలువాల ఉపేంద్ర, ప్రధాన కార్యదర్శిగా ఉట్ల మంజుల నాయకపోడ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమాఖ్య ములుగు జిల్లా ఇంచార్జి లంజపల్లి రవీందర్ (మంగపేట జిపి కారోబార్) సమక్షంలో జరిగిందని పేర్కొన్నారు.

# మాదక ద్రవ్యాలు, బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

- గణపురం ఎస్ఐ బొరగల అశోక్

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 28** మాదక ద్రవ్యాలు, బాల్య వివాహాల నిర్మూలన అందరూ బాధ్యతగా భావించాలని గణపురం ఎస్ఐ బొరగల అశోక్ అన్నారు. మంగళవారం మండలంలోని గొల్లపల్లిలో బాలల రక్షణపై విస్తృత అవగాహన కార్యక్రమం 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారుల ఆదేశాలతో బాలల రక్షణ, బాలల భద్రత, మాదక ద్రవ్యాల నిర్మూలన, బాల్యవివాహాల నివారణ, బాల కార్మికత్వ నిర్మూలన, బాలల అక్రమ దత్తత నివారణ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఐసీడీఎస్ పర్యవేక్షకురాలి ఆధ్వర్యంలో కిషోర బాలికలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గణపురం ఎస్ఐ బొరగల అశోక్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా మాదక దవ్యాలు, బాల్యవివాహాలు ఐసీడీఎస్ బాల కార్మికులు బాలల అక్రమ రవాణా పై విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్ఐ పిలుపునిచ్చారు.





ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి సర్పంచ్ అరుణ్ కుమార్ ఆరోగ్య పర్యవేక్షకురాలు విజయలక్ష్మి, పైన సమాఖ్య సిసిలు ఇమామ్ , శకుంతల సలహాదారురాలు మాధవి, అంగన్వాడీ ఉపాధ్యాయులు ఏ, రాజేశ్వరి, కిశోర బాలికలు, తల్లులు గ్రామస్థులు పాల్గొన్నారు.

